# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

మంగళవారం | 8 | అక్టోబర్ | 2024 పేజీలు: 4




బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

అభివృద్ధి, సంక్షేమానికి

# కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం

**33 వార్డ్ లో 39. 72 లక్షలు, 35 వార్డ్ లో కోటి1. 26 లక్షలు తో తారు రోడ్ నిర్మాణ పనులు**

విశాఖపట్నం అక్టోబర్ 7 మనం న్యూస్: దక్షిణ నియోజకవర్గం లో జీవీఎంసీ జోన్ 4 పరిధిలో 33 వార్డ్ , 35 వార్డ్ లో తారు రోడ్ల నిర్మాణం చేపట్టుటకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. 33 వార్డ్ లో అల్లిపురం , వివేకానంద కాలనీ, కుమ్మరి వీధులలో 39.72 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం కొరకు అదేవిధంగా 35 వార్డ్ డాల్ఫిన్ హొటల్ నుండి, పెట్రోల్ బంక్ కాలనీ, కుమ్మరి వీధులలో 41 లక్షలు, రామకృష్ణ రైతు బజార్ నుండి ఫిష్ మార్కెట్ వరకు 43 లక్షలు, ఫిష్ మార్కెట్ నుండి సీ హార్స్ జంక్షన్ వరకు 42 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. దక్షిణం లో త్వరలో మరెన్నో అభివృద్ధి పనులు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సౌత్ ఇన్చార్జి సీతం రాజు సుధాకర్ , 35 వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ విల్లురి భాస్కర రావు, జోన్ 4 కమిషనర్ నాయుడు , ఏ. ఇ సమీమ్ , టీడీపీ, బిజెపి, జనసేన పెద్దలు పాల్గొన్నారు.

## శారదా పీఠం పేరుతో

# భూ భాగోతం



**పీఠం ప్రవేశ ద్వారం ఎదుట ఉన్న పబ్లిక్ రోడ్డును తన ఆదినంలో కి తీసుకున్నారు**

**గెడ్డ స్థలంలో గోశాల ఏర్పాటు**

**మొత్తం వ్యవహారం పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి**

**15 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**ఆ 15 ఎకరాల భూమిని విశాఖలో పాత్రికేయులకు కేటాయించాలి**

**జిల్లా కలెక్టర్ ఎన్.హరేందర్ ప్రసాద్ కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఫిర్యాదు**

విశాఖపట్నం అక్టోబర్ 7 మనం న్యూస్: హిందూ వాదినని శారదా పీఠాధిపతిని అంటూ ప్రజలను మోసం చేస్తూ స్వరూపానందేంద్ర సరస్వతి పేరుతో చలామణి అవుతున్న ఎస్.ఎన్.పాల్ అక్రమాలు అన్నీ ఇన్నీ కావని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ పేర్కొంటున్నారు. ఇదే అంశమై సోమవారం.. జిల్లా కలెక్టర్ ఎన్.హరేంద్ర ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. శారదా పీఠం పేరుతో ఎస్.ఎన్.పాల్ భూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. శారదా పీఠం

..మిగతా 2లో

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కు

# 75 వినతులు

**పరిష్కార దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి**

**జివిఎంసి అదనపు కమీషనరు ఎస్.ఎస్.వర్మ**

విశాఖపట్నం, అక్టోబరు-07 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 75 వినతులు వచ్చాయని, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిస్తూ అదనపు కమీషనరు ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు హాజరైన అన్ని విభాగాల అధికారులతో అదనపు కమీషనరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులపై వారి వారి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పి జి ఆర్ ఎస్ పై కోఆర్డినేటింగ్ మీటింగ్ నిర్వహించి సోమవారం అధికారులందరికీ ఆదేశించారన్నారు. ఈ విషయమై ప్రతి సోమవారం జీవీఎంసీ నిర్వహిస్తున్న ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజా వినతులు/ ఫిర్యాదులపై వెంటనే సంబంధిత అధికారులు ఆయా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని, అలా కానీ ఎడల ప్రతి వారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదులు ఎక్కువవుతాయని కలెక్టర్ ఆదేశించారన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అధికారులు ప్రజల వినతుల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. అనంతరం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో

..మిగతా 2లో



## ఎంపీడీఓగా భాద్యతలు చేపట్టిన వివి.కుమార్

అనంతగిరి అక్టోబర్ 7 (మనంన్యూస్) మండల నూతనంగా మండల అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా వివి కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇదివరకు పనిచేసిన ఎంపీడీఓ నాగేశ్వరావు బదిలీ పై భీమిలి వెళ్ళేరు.ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ వివి కుమార్ మాట్లాడుతూ మండలాభివృద్ధి విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు.అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులు మండల అన్ని శాఖల ప్రభుత్వాధికారుల సమాన్వాయంతో క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించి పరిస్కారమునకు కృషిచేస్తానని తెలిపారు అలాగే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభ్యునతి కై ప్రత్యేక దృష్టిసారిస్తాన్నారు. ముందుగా ఎంపీడీఓకు మండలపరిషత్ సిబ్బంది పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలికారు అలాగే వివిధ పార్టీనాయుకులు నూతన అధికారిని కలిసి అభినందనాలు తెలిపారు.



# జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కు 75 వినతులు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజల నుండి 75 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 11, 3వ జోన్ కు 17, 4వ జోన్ కు 07, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 11, 8వ జోన్ కు 04, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగమునకు 02, రెవెన్యూ విభాగమునకు 10, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 38, ఇంజినీరింగు విభాగమునకు 13, ఉద్యాన వనం విభాగమునకు 02, యు.సి.డి విభాగానికి 05 కలిపి మొత్తంగా 75 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని అదనపు కమిషనర్ అధికారులకు ఆదేశించారు

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకరరావు, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, కార్యదర్శి బివి రమణ,ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ%డ%ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు గోవిందరావు, శాంసన్ రాజు, రామమోహనరావు, సిటీ ప్లానర్ మీనా కుమారి, సంపత్ కుమార్, డిపిఓ చంద్రిక, యుసిడి పి.ఓ డి.లక్ష్మి, డీసీపీ పద్మజ, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్. కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు , డిప్యూటీ తాసిల్దార్ రమా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు నాలుగు అర్జీలు

భీమునిపట్నం, అక్టోబర్ 7, మనం న్యూస్: భీమునిపట్నం జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంనకు 4 అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ పి.ప్రేమ ప్రసన్న వాణి తెలిపారు. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి-1, ఇంజనీరింగ్ విభాగానికి -2, పేదరిక నిర్మూలన విభాగానికి -1 వచ్చినట్లు చెప్పారు. తదుపరి చర్యలకు సంబందిత శాఖాధిపతులకు పంపినట్లు ఆమె తెలిపారు.

# శారదా పీఠం పేరుతో భూ భాగోతం

**మొదటి పేజీ తరువాయి...**




ప్రవేశ ద్వారం ఎదుట ఉన్న పబ్లిక్ రోడ్డును తన ఆదినంలో కి తీసుకున్నారన్నారు. ఫలితంగా ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందన్నారు. మరో వైపు శారదా పీఠం గోశాలను గెడ్డ స్థలంలో నిర్మించారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారాల పై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్.ఎన్.పాల్ (స్వరూపానందేంద్ర సరస్వతి) వైసీపీ ప్రభుత్వానికి తొత్తుగా మారి ఇష్టనుసారంగా వ్యవహరించార న్నారు. ఈ క్రమంలోనే భీమిలిలో 15 ఎకరాల భూమి కూడా సొంతం చేసుకున్నారని ప్రస్తావించారు.

ఏది ఏమైనా హిందూ మత ఉద్ధరణ కు పాటు పడతారనే ఉద్దేశ్యంతో అతనికి గత ప్రభుత్వం భీమిలి లో కేటాయించిన 15 ఎకరాల భూమిని కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉందన్నారు. ఆ 15 ఎకరాల భూమిని విశాఖలో పాత్రికేయులకు కేటాయించాలన్నారు. గతంలో శారదా పీఠానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు వచ్చేవని తెలిపారు. ఆ నిధులతో దేవి శరన్నవరాత్రుల తో పాటు వివిధ కార్యకలాపాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేవారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడడంతో ఎస్.ఎన్.పాల్ నేతృత్వంలో కొనసాగుతున్న శారదా పీఠానికి నిధుల ప్రవాహం నిలిచి పోయిందన్నారు. ఇదే క్రమంలో ఎస్.ఎన్.పాల్ భూ ఆక్రమణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేత్రుత్వంలోని కూటమి ప్రభుత్వం ద్రుష్టి సారించాలన్నారు.

కలెక్టర్ ఎన్.హరేంద్ర ప్రసాద్ ను కలిసిన వారిలో కోడే బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# మహా నారాయణ సేవ గోడపత్రిక ఆవిష్కరణ

భీమునిపట్నం, అక్టోబర్ 7, మనం న్యూస్: భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న నలభై అయిదు రోజుల మహా నారాయణ సేవ కార్యక్రమం సంబంధించి గోడపత్రిక ను సేవా సంఘం కమిటీ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. గత పదిహేను సంవత్సరాలుగా జరుగుతున్న మహానాయణ సేవ ఈ సంవత్సరం నవంబర్ 2 నుంచి డిసెంబర్ 16 వరుకు జరుగుతుందని, కావున స్వాములు, భవానీలు, ఇతర దీక్షా పరులు బిక్ష ను స్వీకరించ వలసిందిగా వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి మొకర నర్సింగరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం ఉపాధ్యక్షుడు కదిరి జగన్నాథం, ముఖ్య సలహాదారులు గుగ్గిళ్ళ.సాయి, కోశాధికారి పిల్లి శ్రీను, గురుస్వామి వేణు, గురుస్వామి పైడిరాజు, అంబటి శ్రీను, పాడిశెట్టి కనకరాజు, పార్దు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి ఆర్డీఓగా సంగీత్ మాధుర్




భీమునిపట్నం, అక్టోబర్ 7, మనం న్యూస్: భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) గా కే. సంగీత్ మాధుర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చిన పిర్యాదులపై దృష్టి సారిస్తానని అన్నారు. ప్రజా సమస్యలపై పని దినాల్లో ఎవరైనా ఎప్పుడైనా కలవ వచ్చని అన్నారు. మత్స్యకారుల సమస్యలు, పాఠశాలల్లో విద్య పై ప్రత్యేక దృష్టి పెడతానని అన్నారు.

# పండక్కి జీతాలు ఇప్పించండి మహాప్రభో

## కాంట్రాక్ట్ కార్మికులు వినతి




భీమునిపట్నం, అక్టోబర్ 7, మనం న్యూస్: జిల్లాలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, కార్మికులకు బకాయి పడ్డ జీతాలు దసరా పండగ లోగా ఇవ్వండి మహాప్రభో అని కార్మికులు వేడుకున్నారు. సోమవారం నాటికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి చేస్తున్న నిరసన 47వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులకు బకాయి పడ్డ జీతాలు చెల్లించాలని కాంట్రాక్టర్లను అడిగితే ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేనిది మేము జీతాలు చెల్లించ లేము అని కుంటి సాకులు చెప్తున్నారని వాపోయారు. ఒక్కనెల ఇంటిఅద్దె, కిరణా, అప్పులకు వడ్డీలు, పిల్లలు స్కూల్ ఫీజులు కట్టకపోతే సంబంధించిన యాజమాన్యాలు మాపై ఒత్తిడి చేస్తున్నారని, అలాంటిది మూడు నెలలు జీతాలు బకాయిలు ఉంటే ఏం తిని బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించి పే స్లిప్ లు ఇవ్వాలని, ఆసుపత్రులలో పడకలకు తగ్గ సిబ్బందిని నియమించాలని కోరారు. రేపు, మాపు అంటూ కాంట్రాక్టర్ జీతాలు పెంచకుండా తప్పించుకు తిరుగుతున్నాడని ప్రభుత్వం తక్షణమే కాంటాక్ట్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కార్మిక సమస్యలు ఈ నెల 16వ తేదీ లోపల పరిష్కారం కాకుంటే సమ్మె తప్పదని దీనికి అధికారులు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో భవాని, రామ లక్ష్మి, శ్రీనివాస్, నూక రాజు పాల్గొన్నారు.



# ఎస్ఎన్ఎల్ గుత్తేదారుల తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయాలి

## సర్పంచ్ అశోక్ కుమార్ డిమాండ్



పెదబయలు సెప్టెంబర్ 07మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో గల లక్ష్మీపేట పంచాయతీ గత కొద్ది రోజులుగా ఒక కోటి 75 లక్షల చే తార్ రోడ్డును ఒక సంవత్సరకాలం పాటు నిర్మించిన రోడ్డు లక్ష్మీపేట నుండి బల్లపురాయి వరకు తారు రోడ్డు ఏర్పాటు చేశారు, పూర్తయిన రోడ్డును సరిగ్గా ఒక సంవత్సరం కాలం పాటు కాకుండానే పూర్తిగా కోతకు గురైందని టవర్ నిర్మాణం కొరకు ఇరువైపులా గుంతలు తీయడం వలన పూర్తిగా రోడ్డు కోతకు గురైంది టవర్ గుత్తేదారు లను శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, కొంతకాలం గా టవర్ పనులు ప్రారంభించి మట్టిని సరిగ్గా పూడ్చకపోవడంతో వాహనదారులు ఇరువైపులా నడపటం మూలంగా కోతకు గురి అయిందని , ప్రజలకు ఎల్లవేళలా రవాణా సౌకర్యంగా ఉంటున్న తార్ రోడ్డును పూర్తిగా ధ్వంసం కావడంతో అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, దీనిపై తక్షణమే గుత్తేదారులను చర్యలు చేపట్టి రోడ్డు మరమ్మత్తులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.



## రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్

విశాఖపట్నం అక్టోబర్ 7 మనం న్యూస్: ఢిల్లీ లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ముందుగా లోక్సభ స్పీకర్ ఓం బిర్లా ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని దుశ్శలువతో సత్కరించారు. కీలకమైన రైల్వే శాఖకు చైర్మన్గా ఉన్నతమైన బాధ్యతను అందించినందుకుగాను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పార్లమెంట్ భవనం మీటింగ్ హాల్ లో ఏర్పాటు చేసిన రైల్వే శాఖ కమిటీ మొదటి సమావేశం లో కమిటీ సభ్యులుగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పరిచయ కార్యక్రమం అనంతరం మొదటిసారిగా ఏర్పాటైన కమిటీ సమావేశంలో 2024-25 వార్షిక సంవత్సరంలో రైల్వేలో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు.

# అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ



భీమునిపట్నం, అక్టోబర్ 7, మనం న్యూస్: భీమిలి అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనం నాణ్యత ఎలా ఉంది, ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరితో పాటు కలిసి భోజనం చేశారు. భోజనం రుచి ఉందని, పరిసరాల పరిశుభ్రత కూడా బాగుందని ఈ సందర్భంగా గంటా పేర్కొన్నారు. భోజనం కోసం వచ్చిన వాళ్ళతో కొంత సేపు ముచ్చటించారు. అన్నా క్యాంటీన్ లో వడ్డిస్తున్న భోజనం పట్ల వారందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ లలో భోజనానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదవాడికి రూ.5 కే కడుపు నిండా మంచి భోజనం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారందరూ ప్రశంసించారు.

# 19రూ 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణనికి శంకుస్థాపన

అనంతగిరి అక్టోబర్7(మనంన్యూస్) మండలంలో వాలసి పంచాయితీ గొర్రెగుమ్మి గ్రామంలో పంచాయితీ సర్పంచ్ సేంభి సన్యాసి రావు అధ్యక్షతన పంజాయితీ రాజ్ నిధులు రూ,30లక్షలతో నూతనంగా చేపట్టే సీసీరోడ్డు నిర్మాణానికి ముఖ్యతిథులు ఎంపీపీ శెట్టి నీలవేణి జెడ్పిటిసి ధీసారి గంగరాజుల చేతుల మీదుగా శంకుస్థాపన చేపట్టేరు.కార్యక్రమంనుద్దేశించి ఎంపీపీ, జెడ్పిటిసిలు మాట్లాడుతూ,మండలాభివృద్ధికి పార్టీలకు అతీతంగా కట్టుబడి పనిచేస్తున్నామని తాము అధికారం చేపట్టినప్పటినుచి అను నిత్యం ప్రజల అభివృద్ధి ద్యాంగ పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో మండల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు బుజ్జబాబు తో పాటు కూటమి నాయకులు మాజీ జెడ్పిటిసి గంగన్న దొర తదితరులు పాల్గొన్నారు

# 12జగన్ చేసిన తప్పులను సరిదిద్దే పనిలో చంద్రబాబు సర్కార్

భీమునిపట్నం, అక్టోబర్ 7, మనం న్యూస్: వాలంటీర్లను, మద్యం దుకాణాల్లో పనిచేసే వారిని జగన్ రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో ప్రజలు గుర్తించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. చట్టభద్దత లేని వాలంటీర్ లు ప్రభుత్వ ఉద్యోగులు కాదని జగన్ రెడ్డి చెప్పిన మాటను మర్చిపోకూడదని అన్నారు. రాష్ట్రంలో 2,50,000 వాలంటీర్లు ఉంటే 2024 సాధారణ ఎన్నికల సమయంలో వైసిపీ నాయకుల బలవంతం కారణంగా సుమారుగా ఒక లక్ష మందితో రాజీనామాలు చేయించారని ఈ విషయం ప్రజలందరూ గుర్తించాలని గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు. మద్యం దుకాణాల్లో పనిచేసే 15,000 మందిని అయినా ఉద్యోగులుగా గుర్తించారా.. అంటే అదీకూడా లేదని కేవలం థర్డ్ పార్టీ కాంట్రాక్ట్ పద్దతిలో వీరందరికి జీతాలు ఇచ్చారని అన్నారు. అయినా వాలంటీర్లను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ప్రణాళిక రూపొందిస్తున్నామని సాక్ష్యాత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే చెప్పారని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ అమలుకోసం అధికారులతో చర్చిస్తున్నారని అన్నారు. ఉచిత ఇసుక అమలవుతుందని, పెంచిన ఫించన్ ఇస్తున్నారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ అమలవుతుందని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణంకి రెడీ అవుతున్నారని, డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చేసిందని వైకాపా వాళ్ళకు ఇంకేమి కావాలో చెప్పాలని గంటా నూకరాజు ప్రశ్నించారు.

# హైవే బస్ స్టాప్ వద్ద మహిళ అదృశ్యం



తగరపువలస, అక్టోబర్ 7, మనం న్యూస్: సొంత ఊరు వెళ్లడానికి బస్ స్టాప్ కి వచ్చిన మహిళ వెళ్లకుండానే అదృశ్యం కావడం తో ఆమె కుమారుడు వంటిపల్లి గోవిందరావు భీమిలి పోలీసులకు పిర్యాదు చేసాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తగరపువలస కొత్తపేట లో కుమారుడు తో కలసి నివాసం ఉంటున్న వంటిపల్లి ఆదిలక్ష్మి (58) ని తమ స్వంత ఊరు అచ్చుతాపురం, జులుమూరు (మ ), శ్రీకాకుళం జిల్లా వెళ్ళడానికి ఈ నెల 2 వతేది ఉదయం తగరపువలస హైవే బస్ స్టాప్ వద్ద విడిచి పెట్టి ఆమె కుమారుడు గోవిందరావు వెళ్ళిపోయాడు. ఆమె స్వగ్రామం చేరకపోవడం తో ఆచూకీ కోసం ప్రయత్నించి చివరికి పోలీసులకు పిర్యాదు చేసాడు. కేసును నమోదు చేసి హెచ్ సి సత్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు. ఆమె ఆచూకీ తెలిసిన వారు భీమిలి పోలీసులను సంప్రదించాలని తెలియచేసారు.

# జివిఎంసి 3వ జోన్‌లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్న, అక్టోబర్ 07 మనం న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 3వ జోన్ పరిధిలో వివిధ వాణిజ్య సముదాయాలలో ఖాళీగా ఉన్న దుకాణాలను 3 సంవత్సరములు కాలమునకు గుత్తకు ఇచ్చుటకుగాను తేదీ.04.10.2024 న బహిరంగ వేలం నిర్వహించగా గుత్తదారులు ఎవరు సదరు వేలంపాటలో పాల్గొన లేనందున తిరిగి వేలంపాటను తేదీ 16.10.2024 ఉదయం 11.00 గంటలకు విశాఖపట్నం ఆశీలు మెట్ట జోన్-3 కార్యాలయం వద్ద బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ శివప్రసాద్ ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు.

కావున ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు నిబంధనకు లోబడి ఈ వేలంపాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనదని, పూర్తి వివరాలకు జీవీఎంసీ జోన్-3 కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# విమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు

**స్ట్రోక్ యూనిట్ ద్వారా ఉచితంగా రూ.55 వేలు ఇంజక్షన్**

**మూడు నెలల్లో ఉచితంగా 1016 ఎండోస్కోపీలు**

**రాష్ట్రంలో ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శాస్త్ర చికిత్సలు చేస్తున్న తొలి ప్రభుత్వ ఆసుపత్రి**

**విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు**




విశాఖపట్నం, అక్టోబర్ 7 మనం న్యూస్: అనేక అత్యాధునిక వైద్య సేవలకు విమ్స్ ఆసుపత్రి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది.. విమ్స్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవల వివరాలను సోమవారం విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు మీడియాకు వివరించారు.

## మూడు గంటల గోల్డెన్ అవర్

బ్రెయిన్ స్ట్రోక్ గుర్తై కుప్పకూలిపోయిన వారికి గోల్డెన్ అవర్ గా మూడు గంటల సమయం ఉంటుందన్నారు.. ఆ సమయం లోపల రోగ్ కి సిటీ స్కాన్ నిర్వహించి ఇంజక్షన్ చేయటం వలన ప్రాణాపాయం నుంచి కోల్కొని ఆరోగ్యవంతులు కావచ్చు అన్నారు.. వేల రూపాయల ఖర్చుతో కూడుకున్నటువంటి ఈ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు..

## ఆరు నెలలలో 1016 ఎండోస్కోపీలు

ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిలో మూడు వేల నుంచి 30 వేల వరకు ఉండే ఎండోస్కోపీలు.. కొలమస్కోపి.. ఈ ఆర్ సి పి.. ఎండో అల్ట్రా సోనోగ్రఫీ.. విమ్స్ ఆసుపత్రి నందు ఉచితంగా రోగులకు చేయటం జరుగుతుందన్నారు.. గడిచిన ఆరు నెలల్లో 1016 ఎండోస్కోపీలను ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు..

## ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీలు

రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో లేని విధంగా ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శాస్త్ర చికిత్సలను విమ్స్ ఆస్పత్రిలో నిర్వహించటం జరుగుతుందన్నారు.. లాప్రోస్కోపీ ద్వారా సర్జరీలు చేయటం వలన సర్జరీ కోత కుట్లు లేకుండా లాప్రోస్కోపిక్.. యు బి ఈ టెక్నిక్ ఎండోస్కోపిక్ డిసెక్టమి, పిట్యూటరీ సర్జరీలు, రోబోటిక్ సర్జరీలను చేయటం జరుగుతుందన్నారు. ఇటువంటి శాస్త్ర చికిత్సల చేయటం రాష్ట్రంలో మొదటి ప్రభుత్వ ఆసుపత్రిగా విమ్స్ గుర్తింపు పొందింది అన్నారు..

సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీలో అత్యాధునిక సేవలు

# జ్వరాలతో గిరిజనులు

**వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మొర**





పెదబయలు సెప్టెంబర్ 05మనం న్యూస్ : అల్లూరి జిల్లా పెదబయలు మండలం సిరసపల్లి గ్రామంలో గత వారం రోజులుగా వైరల్ జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, సిరసపల్లి గ్రామంలో బరంపురం వీధిలో ప్రతి ఇంటిలో జ్వరాలతో నిండుకొని రోగులంతా విలవిలలాడుతున్నారు, గత నెలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించారు కానీ నేటికీ పూర్తిస్థాయి జ్వరాలు వీడడం లేదని మాజీ సూపర్ సర్పంచ్ గుర్రన్న మాట్లాడుతూ, మా గ్రామంలో వైద్యం పూర్తిస్థాయి అందడం లేదని గత వారం రోజులు జ్వరాలతో ప్రతి ఇంట్లో మంచన్న పడ్డారని తల్లాబు రంగమ్మ తల్లాపు బుల్లమ్మ కిముడు సత్యారావు ఇలా పదిమంది వరకు జ్వరాల తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తక్షణమే వైద్యం అధికారి స్పందించి తక్షణమే వైద్యం అందించాలని ఆయన కోరారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**వరంగల్ కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి 7 అక్టోబర్ ( మనం న్యూస్ ): సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలు నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులకు ఎండార్స్మెంట్ చేసిన, దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిశిత పరిశీలన చేయాలని, తదుపరి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్రజావాణిలో మొత్తం 383 దరఖాస్తులు రాగా 205 పరిష్కరించారని 183 దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు తెలిపారు. వచ్చే వారం తహసీల్దార్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు ఇప్పటి వరకు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించబడినవి, పెండింగ్ పై నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో సందర్భంగా మహముత్తారం గ్రామ రైతులు బీరెల్లి జలంధర్, అంకయ్య, రాజమణి పోలారం గ్రామ రెవెన్యూ శివారిలో 8 ఎకరాల్లో పామాయిల్ తోట మూడు సంవత్సరాల నుండి సాగు చేస్తున్నామని, అనివార్య కారణాలవల్ల బోరుబావి పాడైపోయిందని పామాయిల్ తోటకు నీరు లేక ఎండిపోతున్నదని మరలా బోరు వేసుకోవడానికి అటవీ అధికారులు అడ్డుపడుతున్నారని, బోరు వేసుకోవడానికి అటవీశాఖ ద్వారా అనుమతి ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం అటవీ శాఖ అధికారికి ఎండార్స్మెంట్ చేశారు.

కాటారం మండలం, కాటారం గ్రామపంచాయతీ చెందిన రామిల్ల రాజబాబు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాల్లో వైన్ షాపుల్లో బ్రాండెడ్ బీర్లు, క్వార్టర్లు కౌంటర్లో ఇవ్వకుండా స్టిక్కరింగ్ చేసి 20 రూపాయలు అదనంగా బెల్టు షాపులకు విక్రయిన్నారని, బెల్ట్ షాప్ నిర్వాహకులు 30 నుండి 40 రూపాయల వరకు అదనంగా విక్రయిస్తున్నారని విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తనిఖీలు నిర్వహించాలని నిర్దేశిత ధరల కంటే అదనపు ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ ఈ ఎస్ ను ఆదేశించారు.

ఇప్పనపల్లి గ్రామం, మొగుళ్లపల్లి మండలానికి చెందిన కేతపల్లి సమ్మిరెడ్డి అక్కినపల్లి శివారు సర్వేనెంబర్ 281 లో 10 కుష్కి భూమి ఉందని, అట్టి భూమిలో పత్తి పంట సేద్యం చేస్తున్నానని అర్ధరాత్రి పత్తి పంటను ట్రాక్టర్ తో పూర్తిగా ధ్వంసం చేశారని ఇట్టి విషయమై మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లోను, తహసిల్దార్ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని విచారణ నిర్వహించి తగు చర్యలు చేపట్టాలని అలాగే తన భూమి ప్రక్కన అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని చేసిన ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడికి ఎండార్స్మెంట్ చేశారు.